వనపర్తిలో నిర్మించిన పీజీ సెంటర్



# 'విద్యా'పర్తి

## ఎడ్యుకేషన్‌కు ఐకాన్ వనపర్తి

- ఉమ్మడి జిల్లాలోనే విద్యాహబ్‌గా గుర్తింపు
- 1959లోనే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు
- పెబ్బేరులో రాష్ట్రంలోనే తొలి మత్స్య కళాశాల
- ఇక్కడ చదివేందుకు విద్యార్థుల ఆసక్తి
- గతేడాది ప్రారంభమైన ప్రభుత్వ మెడికల్, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలలు
- ఉన్నత విద్యలో వరించిన ఎన్నో రికార్డులు
- కొత్త విద్యాసంస్థలతో పట్టణానికి కొత్త రూపు

వనపర్తి, జూన్ 19 : సమైక్య రాష్ట్రంతోపాటు ఉమ్మడి పాలమూరులోనే విద్యలో వనపర్తికి ప్రత్యేక స్థానం ఉంది. ఉత్తమ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులతో వనపర్తి ముందంజలో ఉన్న సందర్భాలు ప్రతి విద్యా సంవత్సరం చూస్తూనే ఉంటాం. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మంత్రి నిరంజన్‌రెడ్డి పట్టుబట్టి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి వనపర్తిని జిల్లా కేంద్రంగా మార్చారు. ఈక్రమంలో రాష్ట్రంలోనే తొలి వ్యవసాయ మహిళా కళాశాల, మత్స్య కళాశాలను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా తొలి విడుతలో వనపర్తికి మెడికల్ కళాశాలతోపాటు నర్సింగ్, ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వెళ్లకుండా వనపర్తిలోనే అన్ని విద్యాసంస్థలు అందుబాటులోకి తేవడంతో జిల్లావాసులు 'విద్యాపర్తి'గా పిలుచుకుంటున్నారు.

### సకల సౌకర్యాలతో భవనాల నిర్మాణాలు

మెడిసిన్, ఇంజినీరింగ్, నర్సింగ్, మత్స్య, పీజీ, వ్యవసాయ మహిళా కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందని ద్రాక్షలా ఉన్న విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకపోగా.. ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు వనపర్తికి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు సకల సౌకర్యాలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో భవనాలను నిర్మించారు.

- తెలంగాణ రాష్ట్రంలోనే తొలి మత్స్య కళాశాలను పెబ్బేరులో 2017 డిసెంబర్ 28న ప్రారంభించారు. రూ.86లక్షల 38వేలతో హాస్టల్, కళాశాల భవనాన్ని నిర్మించారు.
- 2022-23 విద్యా సంవత్సరంలో జిల్లాకేంద్రంలో 150మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తూ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను రూ.38కోట్ల 40లక్షలతో నిర్మించారు. ప్రస్తుతం రూ.184కోట్లతో చేపట్టిన పనులు జరుగుతున్నాయి.
- 2022-23లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే మహిళా వ్యవసాయ కళాశాలను మంజూరు కాగా.. 2022 డిసెంబర్ 19న 120మంది విద్యార్థులతో తరగతులను ప్రారంభించారు. కళాశాల నిర్మాణానికి నాగవరం శివారులో సర్వే నెంబర్ 200/12లో 35 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.
- జిల్లాకేంద్రంలో జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతోపాటు భవన నిర్మాణానికి రాజపేట, నాగవరం శివారులో 45 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.
- వనపర్తిలో 2022 మార్చి 8న పైలట్ ప్రాజెక్టు కింద సీఎం కేసీఆర్ మన ఊరు-మన బడి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. మొదటి దశలో 183 పాఠశాలను గుర్తించి 911 పనులకు రూ.86కోట్ల 77లక్షలు కేటాయించారు. కాగా ఇప్పటివరకు 14పనులను రూ.8కోట్ల 64లక్షల 11వేలతో పూర్తి చేశారు.
- 2022-23 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలోనే ప్రథమంగా వనపర్తి జిల్లాలోనే ఒక అర్బన్ రెసిడెన్షియల్, 5 ఇంగ్లిష్ మీడియం కస్తూర్బా విద్యాలయాలను ప్రారంభించారు.
- 2022-23 విద్యాసంవత్సరంలో జిల్లాలో 540 పాఠశాలల్లో 22,292మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసిస్తున్నారు.

### పలు కళాశాలల రాకతో పెరిగిన ఉపాధి..

జిల్లాగా ఏర్పడిన తర్వాత మంత్రి నిరంజన్‌రెడ్డి పలు విద్యా సంస్థలను వనపర్తికి తీసుకొచ్చారు. దీంతో హైదరాబాద్ వంటి మహానగరాలకు విద్యార్థులు వెళ్లకుండా ఇక్కడే విద్యనభ్యసిస్తుండగా.. ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు సైతం లభించాయి. విద్యతోపాటు ఉపాధి రంగం అభివృద్ధి చెందడంతో వలస వెళ్లిన నిరుద్యోగులు కూడా వనపర్తికి తిరిగొస్తున్నారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన పాలిటెక్నిక్ కళాశాలను 1959లోనే ప్రారంభించారు.

### విద్యకు తొలి ప్రాధాన్యం



విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధికే తెలంగాణ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తున్నది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. 33 జిల్లాలో 33 మెడికల్ కళాశాలలు వాటికి అనుబంధంగా నర్సింగ్, ఇంజినీరింగ్, తొలి మహిళా వ్యవసాయ కళాశాల, మత్స్య కళాశాలలే ఇందుకు ఉదాహరణ. వనపర్తి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హైదారాబాద్‌కు వెళ్లొద్దనేదే ఆలోచన. వనపర్తిని విద్యాపర్తిగా చేసేందుకు ఇప్పటికే జిల్లాకేంద్రంలో పలు విద్యాసంస్థలను తీసుకొచ్చాం. భవిష్యత్తులో మరిన్ని విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తాం.

- సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి



పెబ్బేరులో నిర్మించిన మత్స్య కళాశాల



మన ఊరు- మనబడిలో సుందరంగా ముస్తాబైన ముందరితండా ప్రాథమిక పాఠశాల



అగ్రికల్చర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి (ఫైల్)





# ముగ్ధమనోహరంగా..

- అబ్బురపర్చుతున్న గద్వాల పార్కు



గద్వాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ నిధులతో స్మృతి వనం పార్కు పునర్నిర్మాణం అవుతున్నది. పార్కులోని వస్తువులు అబ్బురపరిచేలా ఉన్నాయి. రూ.30 లక్షలతో ఈ పార్కులను సుందరీకరిస్తున్నారు. పిల్లలను, పెద్దలను ఆకట్టుకునేలా గార్డెనింగ్, మొక్కలు, ఓపెన్ జిమ్ ఆకట్టుకుంటున్నాయి. త్వరలోనే ఈ పార్కు స్థానికులకు అందుబాటులోకి రానున్నది.

- గద్వాల, ఫొటోగ్రాఫర్

## బలవర్ధక ఆహారం

# రాగి జావ

- నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- విద్యార్థుల కడుపునింపనున్న అల్పాహారం
- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 69 వేల మంది..
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

నాగర్‌కర్నూల్, జూన్ 19 : విద్యార్థులకు విద్యతోపాటు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్కులు, మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ప్రభుత్వం ఇకపై అల్పాహారాన్ని కూడా అందించనున్నది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఉదయం ఏమీ తినకుండా పాఠశాలకు వస్తున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రాగిజావతో కూడిన అల్పాహారాన్ని అందించనున్నది.

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావను అందించనున్నారు. ప్రతిరోజూ ప్రార్థన సమయానికి ముందు విద్యార్థులకు 25 మిలీలీటర్ల రాగి జావ ఇవ్వనున్నారు. దీంతో జిల్లాలో 825 ప్రభుత్వ పాఠశాలల్లోని 69వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగనున్నది. నాగర్‌కర్నూల్‌జిల్లాలో 'మన ఊరు-మనబడి, మన బస్తి-మన బడి' కింద సకల వసతులతో ఆధునీకరించిన 65 ప్రభుత్వ పాఠశాలలను మంత్రులు, ఎమ్మెల్యేలు నేడు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 6-10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్టుకు ఒక్కో నోటుపుస్తకం చొప్పున అందించనున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు, సమాచార బదలాయింపు కోసం జిల్లాలోని 609మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం మొదటి విడుతలో 65 ఉన్నత పాఠశాలల్లో నిర్మించిన డిజిటల్ తరగతులను నేడు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సభలు, సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, జాతీయ పతాకావిష్కరణ అనంతరం విద్యా రంగంలో నాగర్‌కర్నూల్ జిల్లా సాధించిన విజయాలను వివరించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆదేశించిన నేపథ్యంలో విద్యాధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

### పాఠ్యపుస్తకాలు అందిస్తున్నాం



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాల ను అందిస్తున్నాం. ఈ పుస్తకాలను ఇప్పటికే ఆయా పాఠశాలలకు తరలించాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 69వేల మంది విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందిస్తున్నాం. విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉత్తమ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్‌ఎంసీ చైర్మన్లకు సన్మానం చేస్తాం. ఈ ఏడాది నుంచి అల్పాహారంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయనున్నాం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు.

- గోవిందరాజులు, డీఈవో



పెద్దమందడిలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మహబూబ్‌నగర్: శిల్పారామంలో విద్యార్థులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# 'హరిత' శోభితం

- ఉమ్మడి జిల్లాలో ఆకుపచ్చని పండుగ
- ఊరూరా ఉత్సాహంగా నాటిన మొక్కలు
- బతుకమ్మలతో మహిళల ఊరేగింపు
- పాఠశాలల్లో అలరించిన రంగవల్లులు
- భాగస్వాములైన ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఉత్సవాల్లో పాల్గొని మొక్కలు నాటిన మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన హరితోత్సవం ఊరూరా ఉత్సాహంగా సాగింది. మహిళలు బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించగా.. పాఠశాలల్లో విద్యార్థులు వేసిన రంగవల్లులు అలరించాయి. పలు ప్రాంతాల్లో సామూహికంగా మొక్కలు నాటగా.. ఎమ్మెల్యేలు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని మొక్కలు నాటారు.

- నెట్‌వర్క్, జూన్ 19



మెల్లచెరువు రోడ్డులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే బండ్ల



కందూరులో..



వనపర్తి రూరల్: మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్



లింగన వాయిలో..



అమ్రాబాద్ జెడ్పీహైస్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



జడ్చర్ల వందపడకల దవాఖాన వద్ద మొక్క నాటి నీళ్లుపోస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నారాయణపేట రూరల్: ఎకో పార్క్‌లో మొక్క మొదలుకు మట్టి పోస్తున్న కలెక్టర్ శ్రీహర్ష



సూర్యతండాలో మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



మక్తల్ గురుకులంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే చిట్టెం



అయిజ: రాయిచూర్ రోడ్డులో రాష్ట్ర ముఖ చిత్రంలో నాటిన మొక్కలు



ఉటుకుటతండాలో మొక్కలు నాటుతున్న మహిళలు



మాన్‌దొడ్డి ప్రకృతివనం ఎదుట కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్



ఆత్మకూరులో మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ తదితరులు